# న్యూస్-9

సామాజిక అవసరం... సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9.india.com

భద్రాద్రి కొత్తగూడ

పేజీలు: 8 సోమవారం 3 నవంబర్ 2025


## అకాల వర్షంతో అన్నదాత కుదేలు

- ◆కొనుగోలు కేంద్రాలు తెరవకపోవడంతో దళారులు పాలవుతున్న ధాన్యం ధాన్యం
- ◆మూలిగే నక్క మీద తాటికాయ పడ్డ సామెత
- ◆నీటిపాలైన పంట అరకురా మిగిల్తే దళారులు
- ◆ తుఫాను దాటికి రైతాంగం విలవిల ప్రభుత్వ మాత్రం ఎన్నికల ప్రచారంలో



**అన్నపురెడ్డిపల్లి, (న్యూస్ 9)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలంలో మెంతు తుఫాన్ ప్రభావంతో మండలంలో పలు గ్రామాల్లో, చేతికి వచ్చిన పంట నేలపాలై నీట మునగటం తో, రైతన్నకు కన్నీరే మిగిలింది. ఆరు నెలలుగా శ్రమించిన కష్టం కళ్ళముందే నీటిపాలై, వర్ష ప్రభావం కోలుకులేని దెబ్బతీయడంతో. సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్న రైతన్నకు. ప్రభుత్వం నుంచి ఏదో చేదోడు వాదోడుగా సహాయం అందించాల్సిన అధికార యంత్రాంగం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం లోవిఫలం అవటంతో. అరకురా పంట చేతికి వచ్చిన, వచ్చిన ధాన్యం దళారుల పాలవడంతో. రైతన్న పరిస్థితి అయోమయం గందరగోళంతో, గాలిలో దీపంలా మారిందని చెప్పవచ్చు, ప్రభుత్వం నుంచి నుంచి ఎంతోకొంత సాయం అందించాల్సిన సమయంలోనే, కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో అలసత్వం వహించటంతో అరాకొర ధాన్యం కూడా దళారులు పాలవటం రైతన్నకు కోలుకోలేని దెబ్బగా పరిగణించొచ్చు. మరి రాష్ట్రంలో నియోజకవర్గ మండల స్థాయి నాయకుల సైతం నిమ్మకు నీరెత్తినట్టు చూడడం. రైతాంగానికి ఆశ్చర్యకరమైన విషయంగా చెప్పుకోవచ్చు, ఏది ఏమైనా ప్రభుత్వం, రాష్ట్రంలోని జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ నిర్వహించడంలో నిమగ్నమై, రైతాంగాన్ని చిన్నచూపుతో కోలుకోలేని దెబ్బతీసిందని, మండల ప్రజలు తీవ్రంగా తప్పుపడుతున్నారు. మరి ఇప్పటికైనా ప్రభుత్వ అధికార యంత్రాంగం పనితీరు మార్చుకొని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పౌరసరఫరాల శాఖ చొరవచూపి వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని మండల మరియు జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు.



## ఎస్‌బిఐటికి ప్రతిష్టాత్మక ఐ.బి.ఎమ్. ఎక్సలెన్స్ అవార్డు హర్షణీయం

### - చైర్మన్ ఆర్జేసి కృష్ణకు శుభాకాంక్షలు తెలిపిన బిసి సంఘం మహిళా విభాగ జాతీయ అధ్యక్షురాలు షర్మిళా సంపత్



**ఖమ్మం, నవంబర్ 2 న్యూస్9:**

ఖమ్మం జిల్లా కేంద్రంలోని యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలకు ప్రతిష్టాత్మక ఐ.బి.ఎమ్ ఎక్సలెన్స్ అవార్డు పొందిన ఎస్ బీ ఐ టి కళాశాల చైర్మన్ గుండాల కృష్ణను బిసి సంఘం మహిళా విభాగ జాతీయ అధ్యక్షురాలు షర్మిళా సంపత్ ఆదివారం ఖమ్మంలోని ఎస్ బీ ఐ టి కళాశాలలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. దేశ రాజధాని ఢిల్లీలో ఇటీవల శుక్రవారం నిర్వహించిన ఐ.బి.ఎమ్. సి.యస్.ఆర్. యాన్యువల్ సమ్మిట్ 2025 పేరిట ఐ.బి. యమ్. సంస్థ ప్రతినిధులు, ప్రభుత్వ, ప్రైవేటు అధికారులతో పాటు కేంద్ర విద్యా శాఖామంత్రి ధర్మేంధ్ర ప్రధాన్ చేతులమీదుగా జాతీయ స్థాయిలో ఈ అవార్డును అందుకోవడం హర్షణీయమన్నారు.

ఈ అవార్డుకు కేవలం 4 కళాశాలలను మాత్రమే ఎంపిక చేయగా, తెలంగాణా నుంచి ఎస్.బి.ఐ.టి. కళాశాల ఒక్కటే ఎంపిక కావడం తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణమని ఆమె అన్నారు. కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి.యస్.ఆర్) లో భాగంగా ఐ.బి.యమ్. సంస్థ గత మార్చి నెలలో తమ కళాశాలలో నిర్వహించిన సైబర్ సెక్యూరిటి టెక్నాలజీ పై 60, ఏడబ్ల్యుయస్ క్లౌడ్ టెక్నాలజీ పై 60 మంది విద్యార్థులకు శిక్షణను దిగ్విజయంగా నిర్వహించినందుకు గాను గుర్తింపుగా ఈ అవార్డును అందించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి వివరాలు తెలిపారని, తెలంగాణ రాష్ట్రంలోనే ఈ కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని, ఆదిశగా కృషి చేస్తున్న చైర్మెన్ ఆర్జేసి కృష్ణ, కరస్పాండెంట్ డాక్టర్ ధాత్రి లకు అభినందనలు తెలుపుతున్నానని పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై జరిగిన దాడిని ఖండించిన మండల నాయకులు



### మండల ఉపాధ్యక్షుడు కొత్తూరు వెంకటేశ్వరరావు

**అన్నపురెడ్డిపల్లి,నవంబర్ 2 (న్యూస్ 9)**

మణుగూరు పట్టణంలో బిఆర్ఎస్ కార్యాలయం పై దాడి చేసి ఫర్నిచర్‌ని కాల్చివేసి,పార్టీ శ్రేణులపై జరిగిన దాడిని నిరసిస్తూ అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో మండల బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు కొత్తూరు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మండల ప్రధాన సెంటర్లో రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా మండల ఉపాధ్యక్షుడు కొత్తూరు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ రౌడీలు, గుండాల పరిపాలన కొనసాగుతుందని దానికి నిదర్శనమే ఆదివారం రోజు మణుగూరు పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై జరిగిన దాడి నిదర్శనమని ఆయన అన్నారు.అలానే కాంగ్రెస్ గుండాలు దాడి పార్టీ ఆఫీస్ పై దాడి చేయడం దురదృష్టకరమని వెంటనే వారిని అరెస్టు చేయాలని అన్నారు.పార్టీ కార్యాలయం పై జరిగిన దాడిని మండల వ్యాప్తంగా బి ఆర్ యస్ శ్రేణులు తీవ్రంగా ముక్తకంఠంతో ఖండించారు. ఏదైనా ఉంటే న్యాయపోరాటం చేయాలి తప్ప ఇటువంటి దాడులు తగదని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు వీరబోయిన వెంకటేశ్వర్లు, పానుగంటి రాఘవులు, భూపతి నరసింహారావు,కొండేటి నరసింహ, పెద్ద గౌండ్ల పుల్లారావు,చల్లా రాంబాబు,చెరుకూరి ప్రసాద్, కొంగల సుధాకర్, మహంకాళి తిరుపతయ్య, శ్రీకాంత్,మేకల విష్ణు,ఓరుగంటి హుస్సేన్,తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ 9
తెలుగు దినపత్రిక
భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం 3 నవంబర్ 2025

# నష్టపోయిన రైతుల పంటలను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలి

## రైతు సంఘం మండల అధ్యక్షులు తుళ్లూరు నాగేశ్వరరావు రైతు సంఘం నాయకులు డిమాండ్






**న్యూస్ 9 పాలేరు ఆర్సి (నవంబర్: 2)**

తిరుమలాయపాలెం మండలంలోని రైతు సంఘం ఆధ్వర్యంలో మొంథా తుఫాను వలన మండలంలోని జింకల గూడెం గోల్ తండా పాతర్లపాడు మరియు మండలంలోని వివిధ గ్రామాలలో నష్టపోయినటువంటి పత్తి మిర్చి వరి పంటలను ఆదివారం పరిశీలించిన రైతు సంఘం మండల అధ్యక్షులు తుళ్లూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నష్టపోయిన రైతు పంటను ప్రభుత్వమే ఆదుకోవాలని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం మండల అధ్యక్షులు తుళ్లూరు నాగేశ్వరరావు కార్యదర్శి బింగి రమేష్ ఉపాధ్యక్షులు పద్మనాభుల సుధాకర్ రావు వారు మాట్లాడుతూ పత్తికి ఎకరానికి 30000 ఇవ్వాలని వరి పంటకి ఎకరానికి 30000 ఇవ్వాలని అలాగే రైతులకు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలు పరిష్కరించాలని రైతులందరికి రైతు రుణమాఫీలు చేయాలని రైతులకి మళ్ళీ వెంటనే బ్యాంకుల ద్వారా రుణాలు ఇవ్వాలని మండల రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ వారు డిమాండ్ చేశారు అనంతరం ఈ కార్యక్రమంలో షేక్ ఇమామ్ కొంపల్లి వెంకట్ నారాయణ సైదులు సైదా షేక్ సాదిరా బేగం షేక్ జబ్బర్ సమీనా రావుల విజయపాల్ రెడ్డి మండల రైతు సంఘం నాయకులు కార్యకర్తలు సీపీఐఎం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఫుట్ బాల్‌కు మల్లెమడుగు విద్యార్థుల ఎంపిక

## - రాష్ట్రస్థాయికి నలుగురు విద్యార్థులు ఎంపిక
## - ఫుట్ బాల్ క్రీడల్లో ప్రత్యేక శిక్షణ




**ఖమ్మం, నవంబర్ 2, న్యూస్9**

ఇటీవల వివి పాలెం సిడర్ వ్యాలి స్కూల్ గ్రౌండ్ లో జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎస్ జి ఎఫ్ జూనియర్ ఫుట్ బాల్ సెలక్షన్ ట్రయల్స్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్లెమడుగు విద్యార్థులు వి. పల్లవి, టి ఉమ 9వ తరగతి, జి నందిని ఏడవ తరగతి, ఎం జానీ 9వ తరగతి లు వికారాబాద్‌లో నవంబర్ 3నుండి 5 వరకు జరుగు ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి జూనియర్ ఫుట్ బాల్ ఛాంపియన్షిప్ కు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. సాంబమూర్తి, పిడి బియ్యాని కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. పల్లవి,జాని గత సంవత్సరంలో ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయికి ఎంపికైనారని, చదువులో నలుగురు టాఫర్ గా ఉన్నారని వారు తెలియజేశారు. రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ ఛాంపియన్షిప్ కి ఎంపికైన విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారి శైలజ లక్ష్మి , జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి ఆదర్శ్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే సాంబమూర్తి, ఇంచార్జ్ కృష్ణవేణి, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు అలివేలు 59, 60వ డివిజన్ల కార్పొరేటర్స్ నిరంజన్, లలితా రాణి గ్రామ పెద్దలు కృష్ణ, సూర్యం, కృష్ణమూర్తి, జానీమియా, తాటికొండ శ్రీనివాస్ తిరుపతిరావు, వైకుంఠ చారి,బట్టపోతులసతీష్, సైదులు, ఉపాధ్యాయులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# పేద పద్మశాలి విద్యార్థులకు మరియు వికలాంగులకు పంపిణీ

**ఖమ్మం జిల్లా న్యూస్ 9 (నవంబర్ :2)**

పద్మశాలి ఉద్యోగుల ఆత్మీయ సమావేశం 14వ వార్షికోత్సవం సందర్భంగా డిఆర్పిసి భవనం నందు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా పద్మశాలి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం లక్ష రూపాయల స్కాలర్షిప్లను పేద పద్మశాలి పిల్లలకు పంపిణీ చేస్తున్నామని అన్నారు . అలాగే ప్రతి సంవత్సరం పదవీ విరమణ మరియు పదోన్నతి పొందిన ఉద్యోగస్తులను సతి సమేతంగా సన్మానించుకోవడం జరుగుతుందన్నారు . ఈ సంవత్సరం వికలాంగులకు 30 వేల స్కాలర్షిప్ ను పంపిణీ చేశామని తెలియజేశారు . రాబోవు కాలంలో ఈ స్కాలర్షిప్ లను రెండు లక్షల వరకు పెంచుతామని హామీ ఇచ్చారు . సంఘం ప్రధాన కార్యదర్శి మొరం మధు కుమార్ కార్యక్రమాన్ని అన్ని రంగాల్లోవిజయంసాధించేలా కృషి చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్థపు మురళి , రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ జిల్లా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలీలు అనేక రంగాల్లో ముందంజలో ఉన్నారు కానీ రాజకీయంగా లేరని కావున పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలని పేర్కొన్నారు . అనంతరం







సుమారు 1లక్ష 30 వేల స్కాలర్షిప్పులను పేద పద్మశాలి విద్యార్థులకు మరియు వికలాంగులకుపంపిణీ చేశారు . ఈ కా ర్యక్రమంలో కార్యవర్గ సభ్యులు అంచ నాగ రాజు , మోతుకూరు జానకిరాములు, ఉదా రి గోపాల్ రావు , బం దారువెంకన్న , అప్పని భాస్కరరావు , నాగుల కృష్ణ మూర్తి ,రచ్చ రామారావు, పిల్లలవ ఎర్రి మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు .

# తెలుగు ఫోరం ఆధ్వర్యంలో విద్యాసదస్సు



**ఖమ్మం జిల్లా న్యూస్ 9 (నవంబర్ :2)**

ఖమ్మం జిల్లా తెలుగు ఫోరం ఆధ్వర్యంలో ఖమ్మంలోని రిక్కాబజార్ హైస్కూల్‌లో ఆదివారం సాయంత్రం విద్యాసదస్సు నిర్వహించారు. ఫోరం అధ్యక్షులు వై.దేవయ్య అధ్యక్షతన జరిగిన సదస్సులో తొర్రూరు డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ బి.రాములు పద్య బోధన సులభంగా చేయడం ఎలా అనే అంశంపై ప్రసంగించారు. తరగతి గదికి వెళ్లే ముందే మనం చెప్పబోయే అంశంలోని అంతర్లీనతను అర్థం చేసుకుని బోధించాలని కొన్ని పద్యాలతో సోదాహరణంగా వివరించారు. ప్రముఖ విద్యావేత్త ఐవి రమణారావు 'తరగతి గదిలో మారుతున్న ధోరణులు– సాంకేతికత వినియోగం, ఉపాధ్యాయుడు ఏం చేయాలన్న అంశాలు సంపూర్తిగా వివరించారు. తెలుగు ఫోరం ఆవశ్యకత, పని విధానం ఎలా ఉండాలో కె.వెంకటయ్య, పి.సీతారామరావు, కొల్లు వెంకటేశ్వర్లు వివరించారు. ప్రధాన కార్యదర్శి జిడిఎస్‌వి రమణ తెలుగు ఫోరం కార్యకలాపాలను వివరించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందిన భాషా పండితులు ఎస్‌కె సోందు, వి.ఝాన్సీరాణి, జానకిరాములును సన్మానించారు. ఈ కార్యక్రమంలో టి.రామానుజచర్యాలు, వి.పురుషోత్తమరావు, మనోరమ, జి.వెంకటేశ్వర్లు, ఎస్‌కె పాషా, షఫీ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి టూ టౌన్ కార్యనిర్వాహక ప్రధాన కార్యదర్శిగా జ్యోతుల యుగంధర్ నాయుడు



**ఖమ్మం, నవంబర్ 2, న్యూస్ 9**

భారతీయ జనతా పార్టీ ఖమ్మం టూ టౌన్ కార్యనిర్వాహక ప్రధాన కార్యదర్శిగా జ్యోతుల యుగేందర్ నాయుడు నియమితులయ్యారు. ఈ సందర్భంగా టూ టౌన్ అధ్యక్షులు ధనియాకుల వెంకటనారాయణ యాదవ్ ఆదివారం ఆయనకు నియామక పత్రం అందజేసే మాట్లాడారు. అనంతరం జ్యోతుల యుగంధర్ నాయుడు మాట్లాడుతూ బిజెపి సిద్ధాంతం, ఆదర్శాలకు అంకితమై నీతి, నిజాయితీ, నిబద్ధత, చిత్తశుద్ధి, క్రమశిక్షణతో వ్యవహరిస్తూ సహచర కార్యకర్తలు, పార్టీ కమిటీలతో కలిసి అన్ని కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న కార్యక్రమాలను గుర్తించి ఖమ్మం టూ టౌన్ లో ప్రజా సమస్యలు గుర్తించి ఉద్యమాలు చేపడుతానని పార్టీని సంస్థాగతంగా పటిష్టపరిచి అన్ని వర్గాలలో మరింత విస్తరించడానికి కృషి చేస్తానన్నారు. నా పై నమ్మకంతో ఈ బాధ్యత ఇచ్చిన ఖమ్మం టూ టౌన్ అధ్యక్షులు ధనియకుల వెంకటనారాయణ , ఖమ్మం జిల్లా బిజెపి అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, సీనియర్ నాయకులు గెంటేల విద్యాసాగర్ ఒక్కలంక సుబ్రహ్మణ్యం,మేకల నాగేందర్,, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లగట్టు ప్రవీణ్ , ఖమ్మం టూ టౌన్ నాయకులకి ఖమ్మం జిల్లా తెలంగాణ రాష్ట్ర బిజెపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.